క్లుప్తంగా

జాతీయ జెండాను గౌరవమిద్దాం



జనగామ: స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు ప్రతి భారతీయుడు తమ ఇంటిపై జాతీయ జెండా ను ఎగుర వేసి.. జాతీయతను చాటుకున్నారు. దీంతో యావత్ ప్రపంచానికి భారతీయులు ఒక కుటుంబమని చాటి చెప్పారు. గత ఏడాది ఇంటిపై ఎగుర వేసిన జాతీయ జెండాలు ఎండకు ఎండు తూ.. వానకు తడుస్తూ.. మసకబారి పోతున్నాయి. జెండాలను ఆయా శాఖల అధికారులు పట్టించుకోక పోవడంతో జనగామ పట్టణం వీవర్స్ కాలనీకి చెందిన ఎనగందుల కృష్ణ సామాజిక బాధ్యతగా ఆయా ఇళ్లపై అగౌరవంగా ఉన్న జాతీయ జెండాల ను తీసి వార్డు కౌన్సిలర్‌కు అందజేశారు. భారతీయ పౌరులుగా ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవించాలని కోరారు. మువ్వన్నెల జెండాను ఎవరికి వారు స్వచ్ఛందంగా భద్రపరుచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

తపాలా శాఖ ద్వారా ఇంటి వద్దకే తలంబ్రాలు

జనగామ: ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణ తలంబ్రాలను తపాలా శాఖ స్పీడ్ పోస్ట్ ద్వారా ఇంటికే తీసుకువచ్చి అందజేస్తుందని వెస్ట్ సబ్ డివిజన్ అధికారి మూల రమాదేవి ఒక ప్రకటనలో పోస్టల్ తెలిపారు. అర్చన, కల్యాణ తలంబ్రాలకు రూ.450, ముత్యాల తలంబ్రాలకు రూ.150 ఈనెల 28 లోగా సమీప తపాలా కార్యాలయాల్లో చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

అవగాహన



రఘునాథపల్లి: రోడ్డు ప్రమాదాల నివారణపై జాగ్రత్తలు పాటించాలని రేవంజయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రఘునాథపల్లి బస్టాండ్, కోమళ్ల టోల్‌ప్లాజా వద్ద ప్రయాణికులు, డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంజయ్ ఫౌండర్ డాక్టర్ తాటికాయల శరత్‌కుమార్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడుపొద్దని, అతి వేగంతో ప్రయాణం చేస్తే ప్రాణాలుపోయే అవకాశం ఉందన్నారు. కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. రోడ్డు నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు.

ఇళ్లు ఇచ్చే వరకూ దీక్షలు



జనగామ రూరల్: పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇళ్ల నిర్మించి ఇచ్చేవరకూ దీక్షలు కొనసాగుతాయని ఇళ్ల సాధన కమిటీ సభ్యుడు బాబురావు అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారం 36వ రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు స్థలాలు చూపలేదని అన్నారు. 6 నెలల్లో డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మిస్తామన హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు. ఇప్పుడు సర్వేల పేరుతో కాలయాపన చేయడం లబ్ధిదారులను మోసం చేయడమేనని అన్నారు. ఎర్ర రజిత, బాలమణి, రమ, లక్ష్మి, అండాలు, యాదమ్మ, శకుంతల పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలి



చిల్పూరు: దుర్గమ్మ గుడి నిర్మాణంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ సాదం వెంకటయ్య అన్నారు. మండలంలోని కృష్ణాజీగూడెంలో శనివారం అర్చకుడితో దుర్గమ్మ ఆలయ నిర్మాణ వాస్తుపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈనెల 24న ఉదయం ఆలయ నిర్మాణం కోసం ముగ్గు పోయనున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ సాదం నర్సింహులు, ఉప సర్పంచ్ సాదం రవి, పుట్ట కిరణ్‌రెడ్డి, కర్ర మల్లారెడ్డి, ఎర్రబెల్లి చేరాలు, కొరిపెల్లి మల్లారెడ్డి, పుట్ట బాపురెడ్డి, పోలు రమ, పోలు వెంకట్, సాదం భీమయ్య ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కృషి

● కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివలింగయ్య

జనగామ రూరల్: ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీసీపీ సీతారాం, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి విద్య, కేసులు, నష్టపరిహారం తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. వసతి గృహాల్లో మెనూ ప్రకారం భోజనం సిద్ధం చేసి పిల్లలతో కలిసి అధికారులు భుజించాలన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో సీట్లు పెంచడానికి స్టడీ సర్కిల్‌కు, ప్రభుత్వానికి లేఖ రాస్తామన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి మానిటరింగ్ సమావేశం నిర్వహిస్తామని, చివరి వారంలో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ సంక్షేమాధికారి కోర్నెలియస్, పీపీ రమేష్, డీఈఓ రాము, డీసీఓ కిరణ్‌కుమార్, సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణి, ఏసీపీలు దేవేందర్‌రెడ్డి, రవిచందర్, శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

బాయిల్డ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గం



కలెక్టర్‌ను కలిసిన అసోసియేషన్ కార్యవర్గం

జనగామ: ది జిల్లా బాయిల్డ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పజ్జూరి జయహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగంటి ముత్తయ్య, కార్యదర్శి మాశెట్టి అశోక్, కోశాధికారి మర్యాల వెంకటయ్య ఎంపికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు పజ్జూరి జయహరి మాట్లాడుతూ బాయిల్డ్ మిల్లర్స్‌కు అందుబాటులో ఉంటూ ప్రతి విషయంలో సంపూర్ణ సహకారం అందిస్తామని, ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. జనగామ బాయిల్డ్ మిల్లర్స్ మిగతా అసోసియేషన్లకు ఆదర్శంగా నిలిచేలా తమ పని విధానం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం కార్యవర్గం కలెక్టర్ సీహెచ్ శివలింగయ్యతోపాటు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, పౌరసరఫరాల శాఖ అధికారి రోజారాణి, సివిల్ సప్లయీస్ డీఎం సంధ్యారాణి తదితరులను వేర్వేరుగా కలిశారు.



అధ్యక్షుడు జయహరి

పేదల పక్షపాతి సీఎం కేసీఆర్



చెక్కులు పంపిణీ చేస్తున్న రమణారెడ్డి

బచ్చన్నపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదల పక్షపాతిగా నిలిచారని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పలు గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేదలు అనారోగ్యానికి గురైతే ఇబ్బంది పడకుండా కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేసుకునే వసతిని సీఎం కల్పించారని తెలిపారు. అలాగే అన్నదాతలకు పెద్దపీట వేసి వ్యవసాయాన్ని పండుగలా చేసుకునేలా చూస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో పేదల సంక్షేమం కోసం మరిన్ని పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొడిగం చెంద్రారెడ్డి సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, ఎంపీటీసీ దూడల కనుకయ్య , నాయకులు ఫిరోజ్, గంధమల్ల నరేందర్, వెంకట్‌రెడ్డి, మల్లేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలో విద్యార్థులపై నిర్బంధం

జనగామ రూరల్: పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో విద్యార్థులు నిర్బంధాలు ఎదుర్కొంటున్నారు.. తెలంగాణ సర్కారు నిరంకుశ పాలన సాగిస్తోందని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి విజయ్ కన్నా, కేయూ జాక్ చైర్మన్ తిరుపతి అన్నారు. ఈనెల 25న కేయూలో నిర్వహించే తెలంగాణ విద్యార్థి, ఉద్యమకారు ల సంఘర్షణ సభ కరపత్రాలు, వాల్ పోస్టర్ల ను జిల్లా కేంద్రంలో జిల్లా విద్యార్థి జాక్ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. రంజిత్, రాజు, సురేష్, కౌశిక్, అజయ్ ఉన్నారు.

వైభవంగా వార కల్యాణం

చిల్పూరు: బుగులు శ్రీవేంకటేశ్వరస్వామి వారికి శనివారం అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు వారకల్యాణం వైభవంగా నిర్వహించారు. చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఇన్‌చార్జ్ ఈఓ వెంకట్రావు, ధర్మకర్తలు పాల్గొన్నారు. బెంగళూరుకు చెందిన వెంకటాద్రి–విజయలక్ష్మి దంపతులు భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

చేయూత

చిల్పూరు: లింగంపల్లిలో సర్పంచ్ ఏదునూరి రవీందర్–రమాదేవి దంపతులు రెండు కుటుంబాలకు చెందిన ఆడపడుచుల వివాహానికి చేయూతనందించారు. శనివారం గ్రామానికి చెందిన ఆకారపు రాజయ్య–పద్మల కుమార్తె కల్పన, గోనెల రాజయ్య–స్వరూప కుమార్తె వెన్నల వివాహం జరిగింది. ఒక్కో కుటుంబానికి రూ.5,016 చొప్పున సర్పంచ్ దంపతులు అందజేశారు.

మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలి



ధర్నా నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

జనగామ రూరల్: టీఎస్‌పీఎస్సీ ఏఈ పరీక్ష పత్రాల లీకేజీ వ్యవహారా నికి మంత్రి కేటీఆర్ బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం కలెక్టరేట్ వద్ద పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని, ఆత్మబలి దానాలతో సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అవినీతి రాజ్యం సాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి యువతకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ముక్కెర తిరుపతిరెడ్డి, కేవీఎల్ఎన్.రెడ్డి, బెజాటి బీరప్ప, విద్యాసాగర్, ప్రేమలత, సౌడ రమేష్, శివరాజ్, శ్రీని వాస్‌రెడ్డి, అంజిరెడ్డి, సుభాష్, రామ్‌కోటి, వెంకట్‌రెడ్డి, మహిపాల్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సంపత్ రెడ్డి తదితరులు

జనగామ రూరల్: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని గండి ప్రవీణ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జనగామలోని జెడ్పీ కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి, ఎంపీపీ మేకల కలింగరాజు చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 20వ తేదీన మాదిగ ఉపకులాలు హైదరాబాద్ గన్‌పార్క్ నుంచి బీజేపీ కార్యాలయానికి మహార్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బి.రాజు, స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జ్ బి.మధుకర్ పాల్గొన్నారు.

డప్పులు, టీషర్టుల అందజేత



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండకు చెందిన 16 మంది డప్పు కళాకారులకు బీఆర్ఎస్ జిల్లా నాయకులు మోటం ప్రభాకర్, పురమాని ఐలోని ఆధ్వర్యంలో డప్పులు, టీషర్టులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్, ఐలోని మట్లాడుతూ మోటం ఉపేందర్, పురమాని కొమురయ్య జ్ఞాపకార్థం డప్పు కళాకారులకు డప్పులు అందించినట్లు తెలిపారు. సర్పంచ్ ఉప్పలస్వామి, ఉపసర్పంచ్ రాంచంద్రం, నాయకులు వెంకన్న, కోల హరిక్రిష్ణ, గుంటి రాజు, బిక్షపతి,ర గాదె రాజు, మోటం ప్రకాష్, కడమంచి శ్రీహరితోపాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో సర్కార్ చెలగాటం



మాట్లాడుతున్న చేపూరి వినోద్

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు, యువత జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్ అన్నారు. డివిజన్ కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యులను నియమించేది రాష్ట్ర ప్రభుత్వమే అని, టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీపై సీఎం కేసీఆర్ బాధ్యత వహించాలన్నారు. రాష్ట్రంలో అవినీతి, నిరంకుశ పాలన సాగుతుందని, లిక్కర్ స్కామ్ నుంచి పేపర్ల లీకేజీ వరకు అన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నుంచి మొదలుకొని నియోజకవర్గం వరకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో అంతా అవినీతిమయంగా ఉందని, మండలంలోని రాఘవాపూర్‌లో నిర్మించిన 40 డబుల్ బెడ్రూం ఇళ్లలో ఏడు ఇళ్లకు ఏళ్లు గడుస్తున్నా మోక్షం లేదన్నారు. ఎమ్మెల్యే రాజయ్యకు అత్యంత అనుచరుడు మిగిలిన ఇళ్లకు బేరసారాలు చేస్తున్నారని, ఈ విషయమై అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. త్వరలో బీఆర్ఎస్ నేతల అవినీతికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. పీటర్, సుదర్శనం, లోకవర్ధన్, థామస్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం



ఆస్పత్రిని పరిశీలిస్తున్న కాయకల్ప వైద్యులు

బచ్చన్నపేట: ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని వసతులను కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కాయకల్ప టీం వైద్యుడు నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీహెచ్‌సీ ఆస్పత్రిని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులు కల్పించి వాటికి సంబంధించిన నిధులను కూడా ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి సిద్దార్థరెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ శైలజ, వైద్యులు రమ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి



మాట్లాడుతున్న కనకారెడ్డి

బచ్చన్నపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రావుల రవీందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పేదలను అన్ని విధాలుగా అణచివేసేలా ఉన్నాయని మండిపడ్డారు. కార్పొరేట్ సంస్థలతో చేతులు కలిపి రాజ్యాంగ హక్కులను కాలరాసే విధంగా ప్రవర్తిస్తున్న ప్రభుత్వానికి ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. మండల కార్యదర్శి వెంకటేష్, నాయకులు బాల్‌నారాయణ, రవీందర్‌రెడ్డి, బలరాములు, ఎల్లయ్య, ఇసాక్ కల్లెం, శైలజ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి



మాట్లాడుతున్న సర్పంచ్ లక్ష్మి

బచ్చన్నపేట: గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అందరూ సహకరించాలని సాల్వాపూర్ సర్పంచ్ కీసర లక్ష్మి అన్నారు. శనివారం జీపీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. గ్రామంలో అన్ని వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. మధు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉన్నత అవకాశాలు



విద్యార్థులతో వారి తల్లిదండ్రులు

జనగామ రూరల్: కష్టపడి చదివితే ఉన్నత అవకాశాలు లభిస్తాయని ఎంఈఓ భగవాన్‌దాస్ అన్నారు. మండలంలోని యశ్వాంతాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతి వివరాలు నివేదించిన అనంతరం విద్యార్థులతో తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించి సన్మానించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. హెచ్ఎం సుధాకర్, ఉపాధ్యాయులు ప్రమీల రాణి, ఆరోగ్యమేరి, రేణుక, స్కూల్ చైర్మన్ విజయలక్ష్మి, రజిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తేవాలి

దేవరుప్పుల : తెలంగాణ ప్రభుత్వం కల్పించే మౌలిక వసతులను సద్వినియోగం చేసుకొని పాఠశాలలకు పూర్వవైభవం తేవాలని ఎంపీటీసీ సభ్యురాలు తోటకూరి రేణుక కిష్టయ్య సూచించారు. శనివారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి హెచ్ఎం అంబటి అంజయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బాలబాలికల విద్యాభివృద్ధి, విద్యార్థుల ప్రవర్తన, మధ్యాహ్న భోజన నిర్వహణ తదితర అంశాలు చర్చించి.. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. టీచర్లు ఉమారాణి, వసుంధర, తల్లితండ్రులు స్వామి, ఐలయ్య, సునీత, లావణ్య, కుమార్, మమత పాల్గొన్నారు.



దేవరుప్పుల: పేరెంట్స్ మీటింగ్‌లో తల్లిదండ్రులు

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న ఐకేపీ ఉద్యోగులు

పాలకుర్తి: ఐకేపీ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్), డీఆర్‌డీఏ ఉద్యోగులకు పే స్కేల్ అములుకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ 11 విడుదల చేయడంతో శనివారం ఉద్యోగులు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేపట్టారు. కార్యక్రమంలో మెనేజర్ సమ్మక్క, ఆ సంఘం జిల్లా జేఏసీ నాయకులు కారుపోతుల వెంకటేశ్వర్లు, నిమ్మల శ్రీనివాస్, దండెంపెల్లి సోమయ్య, రమణాచారి, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల ఏపీఎంలు, సీఏలు, వివోఏలు పాల్గొన్నారు.

రిటైర్డ్ హెచ్ఎం మృతి



సత్తిరెడ్డి (ఫైల్)

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్ఎం పెండ్లి చిన్న సత్తిరెడ్డి (63) అనారోగ్యంతో హైదరాబాద్ కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మృతదేహాన్ని ఆదివారం వెల్ది స్వగ్రామానికి తీసుకరానున్నారు. మృతుడికి భార్య సుజాత, కుమారులు చైతన్య, క్రాంతి ఉన్నారు.

ఆర్థికసాయం



పాలకుర్తి టౌన్: రెండు రోజుల క్రితం ముంబైలో గుండెపోటుతో పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన చిలుకమారి మనోహర్ మృతి చెందాడు. కాగా, శనివారం దహన సంస్కారాల కోసం బాధిత కుటుంబానికి డాక్టర్, ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య రూ.10వేలు, మహాత్మా హెల్పింగ్ హాండ్స్ రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మహాత్మా హెల్పింగ్ హాండ్స్ సభ్యులు ఎడవెల్లి సోమేశ్వర్, కాశబోయిన సాయి, మామిండ్ల శోభన్, మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించాలి



సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు

జఫర్‌గఢ్: పాఠశాలలో పిల్లల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. మండలంలోని తిమ్మంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ కుంబోజి మహాదేవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాఠశాలలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించేలా కృషి చేయాలని వారు కోరారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా కృషి చేస్తాని మహాదేవ్ పేర్కొన్నారు. పాఠశాల హెచ్ం లిల్లిమేరి, తల్లిదండ్రులు తాళ్లపల్లి రమేష్, మాచర్ల చందర్, చెన్నూరి రమేష్, కొండాలు, రఫి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి



స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామస్తులందరూ తమ ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసుకోవాలని వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి సూచించారు. మండలంలోని తాటికొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్‌సెంటర్‌ను వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్‌లో పనిచేసే సిబ్బందితో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్తులందరూ ఆధార్‌సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇంటర్ పరీక్షలకు 4,425 మంది హాజరు

జనగామ రూరల్: జిల్లాలో శనివారం జరిగిన ఇంటర్ పరీక్షలకు 4,425 మంది విద్యార్థులు హాజరయ్యారని డీఐఓ శ్రీనివాస్ తెలిపారు. జనరల్ విభాగంలో 3,392 మందికి 3,356, ఒకేషనల్ విభాగంలో 1,441 మందికి 1,069 మంది పరీక్ష రాసినట్లు పేర్కొన్నారు.

జీపీ రికార్డుల తనిఖీ

బచ్చన్నపేట: గ్రామ పంచాయతీల్లో వసూలయ్యే డబ్బుల జమ, ఖర్చు రికార్డుల నిర్వాహణ సక్రమంగా ఉండాలని, అలాగే గ్రామస్తులకు అన్ని రకాల వసతులు కల్పించాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని ఆలింపూర్‌లో ఆయన పర్యటించి వన నర్సరీలను పరిశీలించి, జీపీ రికార్డులను తనిఖీ చేశారు.

పిచ్చుకల రక్షణకు పాటుపడాలి



ఉపన్యాస పోటీల్లో మాట్లాడుతున్న విద్యార్థిని

జనగామ రూరల్: పిచ్చుకలు పర్యావరణ హితకారులు.. వాటి రక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఏబీవీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య అన్నారు. అంతర్జాతీయ పిచ్చుకల సంరక్షణ దినోత్సవం సందర్భంగా శనివారం కళాశాలలో విద్యార్థులు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిచ్చుకలు రైతు మిత్రులని.. పురుగు పుట్ర తిని వారికి మేలు చేస్తున్నాయని, పర్యావరణ సమతుల్యంలోనూ ప్రధాన భూమిక పోషిస్తున్నాయని అన్నారు. వాటిని కాపాడుకుంటే మానవ మనుగడ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాజేష్‌కుమార్, అధ్యాపకులు ఈశ్వర్, కళ్యాణి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.